యేసుక్రీస్తు అందరికీ ప్రభువు - అపొ॥

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY
CIRCULATED IN ANDHRA PRADESH

APTEL 09294/01/1/2006-\TC

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం | సంపుటి : 1 | సంచిక : 7 | ఎడిటర్ : వై. కనకరాజు | నవంబర్ 16-30 పేజీలు : 8 | వెల : రూ. 5/-


## స్తోత్రార్హుడు

**శక్తియు, ఐశ్వర్యమును, జ్ఞానమును, బలమును, ఘనతయు, మహిమయు, స్తోత్రము పొందనర్హుడని గొప్ప స్వరముతో చెప్ప చుండిరి.**

(ప్రకటన 5:12.)

ప్రభువైన యేసుక్రీస్తును స్తోత్రార్హునిగా వర్ణిస్తూ...

పొగడ్తలు మనుష్యులకును, స్తోత్రాలు దేవునికి చెందునని తలస్తే ఆ స్తోత్రాలకు ప్రభువైన యేసుక్రీస్తు అర్హులని తెలియజేయు బైబిలు వివరణ ధ్యానిద్దాము.

సృష్టిని గూర్చి సమగ్ర వివరన ఇచ్చు గ్రంధము బైబిలని క్రైస్తవులు నమ్ముదురు. సర్వాధికారియైన దేవుడు సృష్టిని చేయాలని తలంపు కలిగిన వెంటనే మొదటిగా తనకు కుమారునిగా మన ప్రభువైన యేసుక్రీస్తును కలుగచేసినట్లు (కనినట్లు) బైబిలు వాక్యం...

***పూర్వకాలమందు (మానవులు ఊహించుటకు అవకాశం లేనటువంటి కాలం) తన సృష్ట్యారంభమున తన కార్యములతో ప్రథమమైనదిగా యెహోవా (తండ్రియైన దేవుడు) నన్ను కలుగచేసెను.***

(సామెతలు 8:22)

పై వచనంలో ''నన్ను'' కలుగజేసేనని వ్రాయబడినది జ్ఞానమును గూర్చి అని బైబిలునందు సామెతలు. 8 అధ్యాయంలో కలదు. అనగా దేవుడు సృష్టి ఆరంభానికి ముందు తన కార్యములలో మొదటిదిగా జ్ఞానాన్ని కలుగజేసినట్లు తెలిసింది. ఇంతకూ జ్ఞానమంటే బైబిలునందు గల వివరణ ఏమిటని మనం పరిశోధిస్తే...

***పిలువబడిన వారికే క్రీస్తు దేవుని శక్తియును, "దేవుని జ్ఞానమునై యున్నాడు"*** (1 కొరింథీ 1:24) క్రీస్తుప్రభువు దేవుని జ్ఞానమని, పిలువబడినవారమైన మనకు (క్రైస్తవులకు) తెలిపిన విషయమే. జ్ఞానమైన క్రీస్తు ఈ లోకాన్ని కలుగజేసెనని, ఆయన లేకుండా ఏవీ లేదనియు, కలిగియున్న వేమైనా ఆయన (క్రీస్తు) ద్వారానే కలిగినవని యోహాను సువార్త 1:3 ద్వారా మనకు దేవుని వాక్యం తెలియజేస్తుంది. ఆ వాక్యమే దేవుడని, ఆయన దేవుని దగ్గర వాక్య రూపాన (శబ్ధ రూపాన)ఉన్న దేవుడని తెలియజేస్తుంది. ఆయన కూడా దేవుడైనను, దేవుని యొద్ద వుండుట విడిచి పెట్టకూడదని భాగ్యమని ఎంచుకొనక మన మధ్య మానవునిగా కాలం సంపూర్ణమైనప్పుడు అనగా జన్మించవలసిన సమయం ఆసన్నమైనప్పుడు కృపా సత్య సంపూర్ణునిగా జన్మించెనని బైబిలు సాక్ష్యమిస్తుంది. ఎందుకు ఆయన ఈ లోకంలో జన్మింపవలసి వచ్చిందని ఆలోచిస్తే మన



పాపాలను క్షమించుటకు ఆయన పరిశుద్ధ రక్తం చిందించుటకేనని బైబిలు చదువువారికి తెలియని సంగతికాదు.

*రక్తం చిందింపకుండా పాపక్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును.* హెబ్రీ 9:22. రక్తం వలన మాత్రమే మానవుల పాపాలు క్షమించుటకు అవకాశం ఉందని బైబిలు సాక్ష్యం. చిందింపబడిన రక్తం పరిశుద్ధమైనదిగా ఉండాలని దేవుని ఉద్దేశం. ఎందుకనగా దేవుడు పరిశుద్ధుడు.

రక్తం అనుదానికి దైవగ్రంధమైన బైబిలు ఇచ్చు వివరణ ప్రాణమని, మన పాపాలకు ప్రాయశ్చిత్తంగా ప్రభువైన యేసుక్రీస్తు తన పరిశుద్ధ రక్తం (ప్రాణం) ఇచ్చారు. ఆయన బ్రతుకుకాలంలో ఎంతో పరిశుద్ధునిగా జీవించినట్లు చరిత్రలో అనేక ఆధారాలు కలిగిన బైబిలు నొక్కి వక్కాణిస్తుంది. మన పాపాలు తీసివేయుటకు తన పరిశుద్ధ రక్తం శిలువపై కార్చిన ప్రభువైన యేసుక్రీస్తు స్తోత్రార్హులే. మనపట్ల ఆయన చేసిన కార్యాలు తలచుకుంటే మన కన్నులకు ఆశ్చర్యం కలగాలి. ఏ మానవుడును ఇతరుల కొరకు అటువంటి కార్యాలు చేయలేదు, చేయబోడు. ఆయా కార్యాలు ఆయన మనకోసం జరిగించినందుకు ఆయనకే స్తోత్రాలు చెల్లింపబద్ధులమై యున్నాము. దేవుని అనేక విధాలుగా తలస్తూ పూజిస్తున్న ఆనాటి రోజులలో, ఆయన తండ్రియైన దేవుని, ఆయన ఉన్నతత్వాన్ని ఆనాటివారికి బయలు పరచి, గ్రహించుటకు కావలసిన వివేకము గ్రహించారు. 1.యెహోను 5:20 దేవుని ఎరుగుటకు అన్ని

**(మిగతా 2వ పేజీలో...)**


**క్రైస్తవనాడు**

క్రిస్మస్ మరియు నూతన సంవత్సర ప్రత్యేక సంచికలు సుందరంగా రూపుదిద్దుకుంటున్నాయి.

శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసి సహకరించండి.
మా కొరకు ప్రార్థించుడి

**జెఎసిఎం క్రిస్మస్ సెలబ్రేషన్స్**



వేదిక : సిడబ్ల్యుసి, సెక్టారు 5, ఉక్కునగరం
తేదీ : 11-12-2006

ముఖ్య ప్రసంగీకులు
**బిషప్ డా॥ జాన్‌పీటర్** గారు

వివరాలు 8వ పేజీలో...

"నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు" హల్లేలూయ
ఆయన పరిశుద్ధాత్మతోనూ, అగ్నితోనూ మీకు బాప్తిస్తమిచ్చును(లూకా 3:16)

**క్రిస్టమస్ ఆరాధన సదస్సు**

**10 డిశంబర్ 2006 ఆదివారం సా॥6 గం॥లకు**
**సిడబ్ల్యుసి గ్రౌండ్స్, సెక్టార్-5, ఉక్కునగరం, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్**



వర్తమానికులు:
**బ్ర॥ డి. అరుళ్‌రాజ్** గారు

మహత్తరమైన కార్యములను, లెక్కలేనన్ని అద్భుత క్రియలను ఆయన చేయుచున్నాడు - యోబు 9:10

వివరములకు: బ్ర॥ ఎస్. నిరీక్షణరావు, సెల్ : 9849896998


**సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం - కీర్తన**

**(మొదటి పేజీ తరువాయి...)**

విధములుగా మనకు మార్గము చూసే పరిశుద్ధ గ్రంధమే బైబిలు. బైబిలు దేవుని వాక్యము (శబ్ధం లేక మాట, వాక్కు), ఆ వాక్యమే ప్రభువైన యేసుక్రీస్తు. బైబిలును సంపూర్ణముగా ఎరుగుటయే దేవుని ఎరుగుట. మన బ్రతుకుకాలంలో మనమందరము సంపూర్ణులగుటకు సాగిపోదాము. అలా అందరూ వాక్యములో సంపూర్ణులగుటయే దేవుని చిత్తం.

సంపూర్ణత్వం కోరుకునే వారందరు దేవుని కుమారుడైన యేసుక్రీస్తు నందున్న వారై సత్యవంతుని (తండ్రియైన దేవుని) యందున్నారు. 1 యోహాను5:20. ఆయన వలన మనము దేవునిలో ఉన్నామన్న మాటే ఇహమందు మనకెంతో ఊరటనిస్తుంది. దేవునిలో ఉండటమంటే మాటలు కాదుసుమా! అదెంతో భాగ్యం. దేవుని, ఆయన మహాశక్తిని ఎరిగినవారికి, ఆ దేవునిని మన ప్రభువైన యేసుక్రీస్తు (బైబిలు) బయలు పరచగా తెలుసుకుంటున్నాము. లేకపోతే దేవునిని తెలుసుకునే అవకాశవే ఉండకపోవును.

*ఏ మానవుడును దేవుని ఎప్పుడును చూచి యుండలేదు.*

(1 యెహాను 4:12.)

పై వాక్యము దేవుడు వ్రాయించినది. ఎవరును తప్పు పట్ట రాదు. అలా తప్పుగా, వాక్యవ్యతిరేకంగా మాట్లాడే అర్హత ఎవరికినీ లేదు. అలా ఎవరైనా మాట్లాడితే బైబిలునందుగల దేవుని ఉద్దేశాలను పూర్తిగ అకళింపు చేసుకొనని వారిగా తలంచవచ్చును. అలా మాట్లాడువారు తరతరాలుగా వినేవారు మాత్రమే అయివుండి విన్నవాటినే చెప్పువారని బైబిలును పరిశీలనగా చదివి గ్రహించు విజ్ఞులైన క్రైస్తవులు సుళువుగా తెలుసుకొందురు. మీరేమి వినుచు న్నారో చూచుకొనుడి అను ప్రభువు ఆజ్ఞను ధిక్కరించినవారే లేక పెడచెవిని పెట్టినవారే అనుటకు సందేహమక్కరలేదు. విన్నవి ఎక్కడ చూడాలి అని ఆలోచిస్తే మనకి వ్రాబడిన బైబిలునందు మాత్రమేనని మనకు తెలియని విషయంకాదు. బైబిలును



ధ్యానించుటచే మన ప్రభువైన యేసుక్రీస్తు దినమందు మనందరము నిరపరాధులై యుండునట్లు ***అంతమువరకు (మనబ్రతుకు కాలం) ఆయన మనలను స్థిరపరచును.*** (1 కొరింథీ 1:8) పాపమున్న లోకంలో ఉన్న మనలను దేవుని కొరకు ప్రజలనుగా, తనకు సహోదరులుగా, ఎంచుకొన్న యేసుక్రీస్తు స్తోత్రార్హుడు. తన అమూల్యమైన పరిశుద్ధ రక్తంలో మన ప్రతి పాపాలను కడిగి దేవుని చెంతకు చేర్చు బాధ్యత నిరంతరం నెరవేర్చు యేసుక్రీస్తు కంటే మనకు ఈ లోకంలో స్తోత్రార్హుడు ఎవరున్నారు! ఆలోచించండి. ఆయనను గూర్చి బైబిలునందు వ్రాయబడిన మరొక వచనం చూద్దాం.

***ఆయనే మన పాపములకు శాంతికరమై యున్నాడు. మన పాపములకు మాత్రమే కాదు సర్వలోకమునకు శాంతికరమై యున్నాడు.***

(1 యెహాను 2:2)

లోకమునకు శాంతికరమై యున్నాడని బైబిలునందు చదువు మనము, చదువని అనేకులకు అనగా సర్వలోకమునకు ప్రకటింపవలసిన వారము కామా? అలా ప్రకటింపని ఎవరైననూ యేసుక్రీస్తు ఆజ్ఞను నెరవేర్చని వారే సుమా! ఆయన మనకు ఇచ్చిన ఆజ్ఞ ఏమిటో చూసి గ్రహించుకుందాం.

***మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి.***

మార్కు 16:15. ప్రభువైన యేసు క్రీస్తును నమ్ము క్రైస్తవులందరును ఆయన ఆజ్ఞను పాటింపబద్ధులు. మీరు ప్రభువును ప్రకటిస్తున్నారా? మీకై మీరు వేసుకోవాల్సిన ప్రశ్న ఇది. సువార్త (క్రీస్తు జనన, మరణ,పునరుత్థానము) ప్రకటింపకపోతే నాకు శ్రమ అని పౌలు వ్రాస్తే, ఆ శ్రమ పౌలుకు మాత్రమే అని తలచకండి ప్రియులారా! ఆ మాట క్రైస్తవులందరిని గూర్చి వ్రాయబడింది జాగ్రత్తపడండి. అలా మనందరమును "కూడి" ప్రకటిస్తే ఆయన మనకు మాత్రమేకాదు. సర్వలోకానికి స్తోత్రార్హుడే సుమా! అలా ప్రకటించు భాగ్యం ప్రభువు మనందరకును ఇప్పుడే దయ చేయునుగాక

–ఆమేన్ (అట్లవునుగాక)

క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలతో

## క్రైస్తవ సంగీత ప్రియులకు శుభవార్త

ఓఫీర్ మినిస్ట్రీస్ ఉత్తరాంధ్ర శాఖ నిర్వహించు...

# క్రైస్తవ సంగీత విభావరి



గాయకులు : 'ఈతరం దావీదు'

అపో॥ **అద్దంకి రంజిత్ ఓఫీర్** గారు (హైదరాబాద్)

తేదీ : **21, డిసెంబర్ 2006**

**సాయంత్రం 5.00 గం॥ల నుండి**

స్థలము : **సుబ్బలక్ష్మీ కళ్యాణమండపం**

వివరాలకు :
**పాస్టర్ వేల్పుల సత్యనారాయణ,**
ఓఫీర్ మినిస్ట్రీస్ ఉత్తరాంధ్ర శాఖ,
సెల్ : 9948810378

**యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్**
**(యు.పి.ఎఫ్)**

ఫౌండర్ ప్రెసిడెంట్

డా॥ **కె.జాన్‌పీటర్** గారి

**అద్భుత ప్రసంగాలు**
**వరుసగా...**
**తదుపరి సంచికల్లో**
**'క్రైస్తవనాడు' ప్రత్యేకం**

## శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల క్రైస్తవ పట్టభద్రులకు నమస్సుమాంజలి

రానున్న శాసనమండలి ఎన్నికల్లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పోటీలో నిలవనున్నాను. ఎందరో ప్రజాస్వామ్యవాదులు, మిత్రులు, శ్రేయోభిలాషుల ప్రోత్సాహంతో మీ ముందుకొచ్చాను. ఎంతో బాధ్యతాయుతంగా నాపై ఆదరాభిమానాలతో మీరందరూ ఓటరుగా నమోదయ్యారు. అందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఓటరు నమోదుశాతం స్వల్పంగా ఉంది. ఉత్తరాంధ్రకు సంబంధించి కొతమేర నమోదు జరిగినప్పటికీ ఇంకా నమోదు కావలసిన అవసరం ఎంతైనా ఉంది.

**కావున ప్రియులారా!**

**ఇంత కాలం నమోదు చేసుకోని పట్టభద్రులకు ఎన్నికల కమిషన్ మరో మంచి అవకాశాన్ని కల్పించింది. రెండో విడతగా నవంబర్ 22 నుంచి డిశెంబర్ 7 వరకు పదిహేను రోజుల పాటు నమోదు కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది.**

**ఈ నేపథ్యంలో... 'నేను సైతం' ఒక విన్నపాన్ని మీ ముందుకు తీసుకువస్తున్నాను.**

రెండు దశాబ్దాలకు పైగా విశాఖపట్నంలో న్యాయవాద వృత్తిలో వున్నాను. ఆంధ్రాయూనివర్శిటీ 'లా' సొసైటీ అధ్యక్షునిగా పనిచేశాను. గతంలో ఆర్‌టిసి, ఇప్పుడు ఈస్ట్‌కోస్ట్ రైల్వేలకు స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేస్తున్నాను. 1983లో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బెనారస్ హిందూ యూనివర్శిటీ, వారణాసిలో నిర్వహించిన థర్డ్ ఇండియన్ మూట్‌కోర్ట్ పోటీల్లో ఆంధ్రా యూనివర్శిటీ నుంచి స్టూడెంట్ అడ్వకేట్‌గా పాల్గొన్నాను.

1997లో దక్షిణాఫ్రికా కేప్‌టౌన్‌లో ఒక స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసిన ఇంటర్నేషనల్ యూత్ కాంగ్రెస్‌లో పాల్గొని యువతకు స్వచ్ఛంద సంస్థలు అందించవలసిన చేయూత గురించి ఉపన్యసించాను.

**న్యాయవాదిగా నిరంతరం కష్టించడం... ప్రజల మధ్య సహజీవనం సాగించడం.. నా సేవలు అవసరమైన చోట బాధ్యతాయుతంగా స్పందించడం...నా స్వభావం...**

**కావున ప్రియులారా! ఓటరుగా నమోదు చేసుకుంటారని, నా అభ్యర్థిత్వాన్ని బలపరుస్తారని, మీ ఆశీస్సులు అందిస్తారని కోరుకుంటున్నాను.**



**పి.బూత్‌టక్కర్**
ఎం.ఎ., బి.ఎల్.,
న్యాయవాది

చిరునామా : డోర్ నెం.30-12-13/4, రంగాస్ట్రీట్, డాబాగార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్ : 0891-2526123, 2575324; డోర్ నెం. 5/39, సిరిపురం క్వార్టర్స్, ఆంధ్రాయూనివర్శిటీ, విశాఖపట్నం - 530 003, ఫోన్స్ : 98494-04432, 98661-27770, E-mail : btucker@yahoo.com

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :1 సంచిక : 7 నవంబర్ 16-30, 2006

## దేవునికి స్తోత్రములు

పత్రిక స్థాపించి తొలి అడుగులలోనే రంగులలో ముద్రించే అవకాశం కల్పించిన దేవునికి స్తోత్రములు. పత్రికను అభివృద్ధి పరుస్తూ ఆంధ్రాలో అనేక ప్రాంతములకు పరిచయం చేయు సహోదరులను ఏర్పరచి తన సువార్త (బైబిలు)ను విస్తరింపజేయుచున్న మన ప్రభువైన యేసుక్రీస్తుకు స్తోత్రములు. ఇంత త్వరగా, అత్యంత వేగంగా మీ, మా 'క్రైస్తవనాడు' ప్రాచుర్యం పొందుటకు కారణం మాయందున్న దేవుని దయ, మనుష్యుల దయ అని నమ్ముచున్నాము. బైబిలు విశిష్టతను లేఖనాధారాలతో అనేకులకు మేలుకరంగా తీర్చిదిద్దుటకు మావంతు ప్రయత్నం మేము చేస్తుననన్నాము. మీరును సహకారమందిస్తున్నారు. అందుకు మీకు వందనాలు.

బైబిలు వివరణలు మరెక్కువగా మీరు పంపి అనేకులకు తెలియజేయునట్లు సహాయ సహకారాలు అందించాలని మరొకసారి మీకు తెలియజేస్తున్నాం. పత్రిక మరింత అభివృద్ధి చెందుటకు మీకు తోచిన సలహాలు అందించాలని ఆశిస్తున్నాము. ప్రభువునందు ప్రసిద్ధులైన వారందరినీ ఒకరొకరినిగా మాకు పరిచయం చేస్తున్న దేవునికి స్తోత్రములు. ఆ విధంగా గడిచిన పక్షములో రంజిత్ ఓఫిర్, యెహోషువా కమలాకర్ మరియు డా॥లూక్ మాకు పరిచయమై పత్రిక కోసం, మా కోసం ప్రార్థించారు. ఆ విధంగా మాపై కృపచూపిన దేవునికి స్తోత్రములు. వారికినీ హృదయపూర్వక వందనములు. పత్రిక మొదటి నుండి మమ్ము తన సహోదరునిగా ఆదరిస్తున్న డా॥కె.జాన్‌పీటర్ మరియు ఆయన స్థాపించిన యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ వారందరికినీ హృదయపూర్వక వందనములు. క్రీస్తునందు ప్రసిద్ధులందరు మాపై అభిమానం చూపి తగు సలహాలు, సూచనలు ఇచ్చి ఏ విధమైన పక్షపాతము లేని పత్రికగా 'క్రైస్తవనాడు'ను తీర్చిదిద్దుటలో మీవంతు సహకారం మీరందించాలని ఆశిస్తున్నాము. ఆ విధంగా పత్రిక నడుపు శక్తిని అనుక్షణం ప్రసాదిస్తున్న దేవునికి స్తోత్రములు. క్రిస్మస్ మరియు నూతన సంవత్సర ప్రత్యేక సంచిక అద్భుతంగా రూపుదిద్దుకొనునట్లు చేయు మా ప్రయత్నాలు సఫలమగునట్లు మా కొరకు ప్రార్థించుడి!

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

వై.కె. (signature)

క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.
ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 98491-34647

# దేవుని జ్ఞానం-మానవ విజ్ఞానం

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.**

**☼ మనుష్యులు చీకటికి అంతము కలుగజేయుదురు. (యోబు 28:3)**

బైబిలునందు పై దేవుని వాక్యం క్రీస్తుకు పూర్వం సుమారు 1800 సంవత్సరాల క్రిందటిది. అప్పట్లోనే వ్రాయబడిన దేవునిమాట క్రీస్తుశకం 1800 సంవత్సరంలో గుల్వా అను ఇటలీకి చెందిన శాస్త్రజ్ఞుడు విద్యుచ్ఛక్తిని కనిపెట్టిన తరువాత క్రీస్తుశకం 1879లో థామస్ ఆల్వా ఎడిసన్ విద్యుచ్ఛక్తితో వెలిగే దీపాలను కనిపెట్టినప్పుడు నెరవేరిందని మనకు తెలుసు. విద్యుత్తు లైట్లతో వచ్చే కాంతి (వెలుగు) వలన మనుష్యులు చీకటికి అంతం కలుగజేశారు. రాత్రివేళ వాటి కాంతిలో పగటి వలె క్రీడలు ఆడునంత ఎత్తుకు ఎదిగిపోయాము. ఆ విధంగా చీకటికి అంతం కలుగజేశాము. వాటివలన మానవజీవన విధానమే మారిపోయింది. రాత్రి కూడా పగటివలెనే పనులతో బిజీగా మారిపోయి దేవునిని మరచిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

క్రీస్తుశకం 1522 సం॥లో ఫెర్డినాండ్ మాజిలాన్ అను శాస్త్రవేత్త భూమి గోళాకారంగా ఉందని కనుగొని తెలియజేసెను. అప్పటి నుండి లోకం భూమి గోళాకారంగా ఉందని నమ్ముతుంది. శాస్త్రవేత్తలు చెప్పినవేవైనా నమ్ముట లోకం అలవాటు. అంతవరకును భూమి బల్లపరుపుగా ఉందని నమ్మినవారు, ఆ విధంగా వ్రాయబడిన గ్రంథాలు కలిగినటువంటి వారును ఆ శాస్త్రవేత్త చెప్పినట్లు భూమి గుండ్రంగా ఉందని నమ్మారు. అంతవరకు అటువంటి గ్రంథాలలో గల మాటలే లోకంలో చలామణి అయ్యేవి. బైబిలు కలిగినవారు ఆ శాస్త్రవేత్తను ఒకసారి తలంచుకొనుట తప్పుకాదు. ఆయననే కాదు గానీ బైబిలునందున్న అనేక దేవుని మాటలను నిరూపించు శాస్త్రవేత్తలందరినీ తలచుట మంచిది. దేవుడు తన లేఖనాలను లోకం నమ్ముటకు వారిని సాధనముగా ఉపయోగించుకున్నాడని బైబిలు కలిగినవారు, నమ్మినవారైన క్రైస్తవులు తలంచుట తప్పు కాదు సుమా! ఎందుకంటే ఆ శాస్త్రవేత్త క్రీ॥శ॥ 1522లో కనుగొంటే లేఖనాలు కలిగిన వారికి, ఆ సంగతి క్రీస్తుపూర్వం సుమారు 1500వ సంవత్సరం మరియు 700 సంవత్సరం క్రితమే తెలుసు. (వ్రాయబడివున్నాయి కాబట్టి).

**- నరులకు నివాసయోగ్యమైన 'భూగోళమ'ని** యోబు క్రీ॥పూ॥ సుమారు 1500 సంవత్సరాల క్రితం.

ఆయన ***'భూమండలము' మీద ఆసీనుడైయున్నాడు.*** యెషయా క్రీ॥పూ॥ సుమారు 700 సంవత్సరాల క్రితం.

పై దేవుని మాటలు ఆయా గ్రంథాలలో శాస్త్రవేత్త ప్రకటించుటకు మునుపే వ్రాయబడి నిక్షిప్తమై వున్నవి. అంతటి మహాదేవుని జ్ఞానంలో కొంతమాత్రమే అనగా మనకవసరమైనంత మాత్రమే వ్రాయబడిన బైబిలు చదువు. మనమంతా ధన్యులము కాదంటారా?

ఆర్మీ ఆఫ్ ది లార్డ్ మినిస్ట్రీస్ - హోలీ చర్చ్
13వ వార్షికోత్సవ సందర్భముగా నిర్వహించు..
పరిశుద్ధ పండుగలు
గవర్నమెంట్ డైరీ ఫారమ్ గ్రౌండ్, పెద్దగదిలి జంక్షన్, ఆరిలోవ రోడ్, విశాఖ
10, 11, 12 డిసెంబరు 2006 ఉదయం 10 గంటలకు, సాయంత్రం 5 గంటలకు
దైవ వర్తమానికులు
రెవ. రాజశేఖర్
మదనపల్లి, చిత్తూరు జిల్లా
సువార్త గానం
పాస్టర్ ఆర్. జీవన్‌బాబు (వరంగల్)
సిస్టర్ సునీత
షాలేమ్ రాజు (వైజాగ్)
మరియు హోలీ చర్చ్ క్వయిర్
సంగీతం : నిస్సి & టీమ్
ప్రేమతో ఆహ్వానించువారు
పాస్టర్ గుంటి అరుణ్‌పాల్
(క్రీస్తు సైనికుడు)
సంఘ పెద్దలు మరియు సంఘ సభ్యులు హోలీ చర్చ్, పెదగదిలి, విశాఖపట్నం-40, ఫోన్ : 08913296253, 9347218904, 9949682716, 9393350639
అందరూ ఆహ్వానితులే

# జరగబోవు కార్యక్రమాలు

**యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించు**
క్రీస్తు రక్షణ సువార్త కూటములు
తేదీలు : 2006 డిసెంబర్ 5,6,7
ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు
అనకాపల్లి ఎన్.టి.ఆర్. గ్రౌండ్స్
ముఖ్య ప్రసంగీకులు
**డా. రెవ. కె. జాన్ పీటర్**
(యు.పి.ఎఫ్ ఫౌండర్, ప్రెసిడెంట్)
సెల్ : 9848717081

**ఫైనాన్షియల్ ప్రాస్పెరిటీ కాన్ఫరెన్స్ ఫర్ పాస్టర్స్ అండ్ మినిస్ట్రీస్**
2006 నవంబర్ 30, డిసెంబర్ 1,2 తేదీలలో... ఉదయం 8-30 నుంచి 9 గంటల వరకు మరియు సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు
సుబ్బలక్ష్మి కళ్యాణమండపం, విశాఖపట్నం
స్పీకర్స్ : **రెవ. డేవిడ్ రామోస్, మార్గి బిషప్, మార్కస్ బిషప్** (9885514469), **గ్రేస్ జూలియట్, బెంజిమన్ సి. కామానపల్లి** (హోస్ట్ స్పీకర్)

యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించు...
**క్రీస్తు రక్షణ సువార్త కూటములు**
**తేదీలు :** 2006 డిసెంబర్ 26, 27, 28
26-12-2006 మంగళవారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభ సభ
27-12-2006 బుధవారం ఉదయం 10 గం. & సాయంత్రం 6 గం.కు
28-12-2006 గురువారం ఉదయం 10 గం॥ నుంచి మ. 1 గంట వరకు
**స్థలం :** యేసు అందరికీ ఉపకారి ప్రార్థనా మందిరం, అంబేద్కర్ ఎస్టేట్ కంచరపాలెం, విశాఖపట్నం
ముఖ్య ప్రసంగీకులు **డా. రెవ. కె. జాన్ పీటర్**
(యు.పి.ఎఫ్ ఫౌండర్, ప్రెసిడెంట్)

**మూడు రోజులు ఫాస్టింగ్ ప్రేయర్ మీటింగ్స్**
తేదీలు : 2006 డిసెంబర్ 8,9,10
ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు; స్థలం : ప్రెస్‌క్లబ్ ఈనాడు రైతుబజార్ ఎదురుగా, ఇండస్ ఇండ్ బ్యాంక్ పైన, సీతమ్మధార, విశాఖపట్నం
**న్యాయపతి. జోసెఫ్ రాజ్ శర్మ, షారోన్ చౌదరి**
సెల్ : 9885098358, 9849053748

## క్రైస్తవనాడు ప్రత్యేకతలు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

- ☞ బైబిలునందు మీకు గల సందేహాలకు జ్ఞానులచే సమాధానాలు
- ☞ ఆసక్తిగల యువతకు పత్రిక డిస్ట్రిబ్యూషన్ ఇచ్చి సహకరించుట.
- ☞ మీ ప్రాంతాల సామాజిక వార్తలను పంపితే ప్రచురించుట.
- ☞ మీ వివాహ ప్రకటనలు ఉచితంగా ప్రకటించుట.
- ☞ మీ ప్రాంతాలలో గల క్రైస్తవుల సమస్యలు తెలియజేస్తే స్పందించుట
- ☞ మీ సంఘాలలో జరిగే కార్యక్రమాలు మా వీలును బట్టి కవరేజీ చేయుట
- ☞ ప్రభువునందు మీరు పొందిన మేలు ప్రకటించుట
- ☞ సంఘాలలో జరిగే కార్యక్రమ వివరాలు ప్రకటించుట
- ☞ క్రైస్తవ ఆధ్యాత్మిక సందేశాలు ప్రచురించుట

ఆఫీస్ : 17-108, సంజయ్‌గాంధీ కాలనీ, దుర్గాలయం వెనుక, హనుమంతువాక జంక్షన్, విశాఖపట్నం - 530 040,
సెల్ : 9849134647, 9393121588, 9866113513
ఫోన్ : (0891) 6575527

క్రైస్ట్ ద కింగ్ ఆఫ్ కింగ్స్ మినిస్ట్రీస్ నిర్వహించు

**క్రిస్టియన్ ఎడ్యుకేషన్ సెమినార్**
(సండేస్కూల్ టీచర్ ట్రైనింగ్)

**తేదీలు :** 7, 8, 9 డిసెంబరు 2006
**సమయం :** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5 గంటల వరకు
**స్థలం :** స్పిరిట్ ఆఫ్ క్రైస్ట్ కమ్యూనిటీ చర్చి 8-4-103, అశోక్‌నగర్, పాతగాజువాక, విశాఖపట్నం-26

రిసోర్స్ పర్సన్స్ : **రెవ. మధుసూదన్ దాస్**
సెక్రటరీ ఇ.ఎఫ్.ఐ మిషన్స్
సిస్టర్ **హెప్సిబా శుభాకర్**
బ్రదర్ **సామ్‌పాల్**
వర్షిప్ లీడర్ సింబల్స్

ఎవరికి? సండేస్కూలు సూపరింటెండెంట్స్, సండేస్కూలు టీచర్లు, క్రైస్తవ పరిచారకులు, యవ్వనస్థులు ఎల్లరూ ఆహ్వానితులే

రిజిస్ట్రేషన్
లోకల్ రూ.200/-
నాన్‌లోకల్ రూ.300/-

For Details :
Pastor M. Subhakar
Christ the king of kings ministries
#8-4-103, Ashok Nagar, Old Gajuwaka, Visakha-26.
Cell : 9396513370

**TWO WORLDS INSTITUTE OF THEOLOGY AND HIGHER EDUCATION**
A PART OF CHRIST THE KING OF KINGS MINISTRIES

'మేము మమ్మును గూర్చి ప్రకటించుకొనుటలేదు గాని, క్రీస్తు యేసును గూర్చి ఆయన ప్రభువనియు, మమ్మును గూర్చి, యేసు నిమిత్తం మేము మీ పరిచారకులమనియు ప్రకటించుచున్నాము (2 కొరింథీ 4:5)
'సర్వలోకమునకు సర్వసృష్టికి వెళ్లి సువార్తను ప్రకటించుడి' అను క్రీస్తు ఆజ్ఞను నెరవేర్చగోరు వారికి **శుభవార్త**
వేదాంత విద్య అభ్యసించుటకు గాను, మా కాలేజీ నందు
C-th, Dip.Min. కోర్సులు అందించుచున్నాము.
అర్హత : 16 సంవత్సరాలు నిండి 10వ తరగతి పాసై, రక్షణ అనుభవం కలవారై యుండి సేవా దృక్పథము కలిగియుండి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులు కావలెను.
C-th : 1 సంవత్సరం
Dip.Min. : 2 సంవత్సరాలు
మీడియం : ఇంగ్లీషు, తెలుగు
నూతన సెమిస్టర్ డిసెంబరు 1 నుంచి ప్రారంభించబడును.
అప్లికేషన్‌ల కొరకు రూ.100/-లు ఎం.ఓ పంపి పొందగలరు.
**గమనిక : వేదాంత విద్య ఉచితం**

**శిక్షణ పొందిన కాపరిగా, సువార్తికునిగా, బోధకునిగా, క్రైస్తవ విలువలను తెలియజేయు విశ్వాసిగా నుండగోరు మీ కలలను నెరవేర్చుకొనండి.**

The Registrar,
TWO WORLDS INSTITUTE OF THEOLOGY HIGHER EDUCATION
Christ the king of kings ministries
#8-4-103, Ashok Nagar, Old Gajuwaka, Visakha-26.
Ph: 0891 2513370, 08924 320370, 9396513370
E-mail : subhakar4christ@yahoo.com

## టి.వి. లో క్రైస్తవ ప్రసంగాలు

**ఆదివారం**
ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో పి. సతీష్ కుమార్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**సోమవారం**
ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఆర్. సింగ్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో పి. జోషి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**మంగళవారం**
ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జోయల్ జశ్వంత్ గుమ్మడి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో యు.సోలోమోను ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జాషువా డాన్నియల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
తేజ టి.విలో టి.డి. ప్రసన్న కుమార్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**బుధవారం**
ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాన్ లాజరస్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో సుదర్శన్ పి.జ్యోతి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జోసెఫ్ కిషోర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**గురువారం :**
ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. ఎస్తేర్ రాణి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో పి.జె. స్టీఫెన్‌పాల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో క్రీస్తుజ్యోతి ఆశ్రమం (ఆర్.సి.ఎం) ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**శుక్రవారం**
ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

**శనివారం**
ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. మోషేష్ చౌదరి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో దైవవాక్కి (ముత్తంగి) ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో యజ్ఞమూర్తి వేణుగోపాల్ ఉదయం 6-30 నుంచి 7గంటల వరకు
తేజ టి.విలో జి. శామ్యూల్ ఉదయం 6 నుంచి 6-30 వరకు
తేజ టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
ఈ-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 8-30 నుంచి 9 గంటల వరకు

# చాకిరేవు

- ఎడిటర్

# ఎక్కడున్నాయి ?

**సహోదరప్రేమ విషయంలో ఒకని యందొకడు అనురాగము గలవారై ఘనత విషయములో ఒకనినొకడు గొప్పగా ఎంచుకొనుడి.** రోమా 12:10

నా చిన్ని సువార్త ప్రయాణంలోనే నేను అనేకచోట్ల చూసినది, అనేకులు నాకు సాక్ష్యమిచ్చినదైన విషయం మీకును అనుభవంలోనిదై ఉంటుందని తలస్తాను. ఎందరో పండితులు మరియు దేవుని గూర్చి ప్రకటించాలని ఆశ కలిగిన సాధారణ క్రైస్తవులును తమ సంపాదనలో కొంతమట్టుకు ప్రభువైన యేసుక్రీస్తుని అనేకులకు తెలియపరచుటకు వెచ్చిస్తారు. వారు వ్రాసిన కరపత్రాలు, పుస్తకాలు మొదలగునవి అనేకులకు క్రీస్తునందు మేలు కలుగుటకై పంచుతారు. అది వారికి ఆనందాన్నిస్తుంది. అలా వ్రాయాలంటే దైవగ్రంధాన్ని ఎంతో చదవాలి, గ్రహించాలి. వ్రాసిన తరువాత ముద్రించువరకు అనేక వ్యయ ప్రయాసలు పడతారు. అది వారికి కలిగిన స్తోమతను బట్టి "ఉచితంగానే" దేవుని ప్రేమవలన ఇస్తారు. ఉచితంగా పొందిన వారెవరైనా, క్రీస్తులో ఎంతో గొప్పవారనుకునేవారైనా వాటిని చదువుచున్నారా? చదివి గ్రహించి అందుగల మంచిని తీసుకుంటున్నారా? ఒకవేళ వాటిలో వాక్యవ్యతిరేకములుంటే వ్రాసినవారికి తెలియజేసి సరిచేస్తున్నారా? వారికై వారు వేసుకోవాల్సిన ప్రశ్నలే ఇవన్నియును, అలా సరిచేయు వారు ధన్యులు. సత్యవాక్యము మరెందరికో తెలియుటకు అవకాశం కల్పించువారై క్రైస్తవులు అలాంటివారుగా క్రీస్తునందు ఒకరికొకరు క్షేమాభివృద్ధి కలిగించుకొనువారుగా ఉండుట మేలు. కొందరైతే వ్రాయబడిన కరపత్రాలు, పుస్తకాలు, ఉచితంగా తీసుకుని తమ తమ బీరువాలు, అలమారాలు, నింపుకొంటారు. చదువుతారో లేదో క్రీస్తు కెరుక, తోటి సహోదరులెవరికిని ఇవ్వరు. క్రీస్తును గూర్చి వారు చదివి తెలుసుకున్న వివరణ కనీసం వారి సంఘాలలో ఉన్న ఆశక్తి కలవారికి కూడా ఇచ్చుటకు ఇష్టపడరు. ఇదెంతవరకూ న్యాయమంటారు. ఉచితంగా పొందినవారు ఇతరులకు ఇవ్వాలని తెలియనివారా? అట్లనరాదు అన్నియును తెలిసే ఇచ్చుటకు మనసొప్పక ఇవ్వలేరు. అలాంటి వారిలో మీరుంటే దయచేసి ఇప్పటికైనా మారండి. దేవుని వాక్య వివరణా సంబంధమైనవి మన దగ్గర బంధింపడియుండరాదు. మన ధనం వెచ్చించి కొన్నవి మన బీరువాలలో నింపుకోవచ్చును. మనం కొన్నవైననూ తోటి సహోదరులకు మేలు కలిగిస్తాయని తెలిస్తే వాటిని గూర్చి వారికి చెప్పాలి. వారిని కొనమని చెప్పాలి. వారికి కొనుటకు స్థోమత లేనియెడల సహోదరునిగా ప్రేమించి ఇస్తూ చదివిన తరువాత తిరిగి ఇవ్వమని చెప్పాలి. వారికి మాదిరిగా ఉండి వారి ద్వారా అనేకులకు తెలియచెప్పాలి. ఆ విధంగా ఉంటే దేవుని జ్ఞానాన్ని అనేకులు వేగిరంగా ఎరుగుదురు. అలా అందరు దేవుని ఎరుగుటకు మనము ఒక కారణంగా జీవించుట మనకెంతో మేలు. తోటి సహోదరులు వ్యయ ప్రయాసలతో వ్రాసినవి వ్యర్థంగా మన బీరువాలలో ఉండకూడదు. అలా ఉంచుకొంటూ వాటిని ఇంటికి వచ్చిన అనేకులకు ప్రదర్శనగా ఉంచితే క్రీస్తుకు మన వలన ఏమి లాభం? ముఖ్యమైనవి, బాగున్నవనుకునేవి కొనుక్కుని భద్రపరచుకోవచ్చును. ఉచితంగా పొందినవి ఒకే రకమైనవి కొన్ని వున్ననూ, అందులో ఒక్కటైనను ఇచ్చుటకు మనస్సురాని వారును కలరు! అటువంటి వారిలో మీరుండరాదనే నా ఆకాంక్ష. దేవుని వాక్యాన్ని, వాక్య వివరణా పుస్తకాలను బంధించకండి. అది దేవుని దృష్టికి ఆమోద యోగ్యంకాదు. దేవుని వాక్యం, వాటి వివరణలు "ఎక్కడున్నాయి" అని ఆలోచించుకోండి. అవి మన హృదయాలలో ఉండాలి. మనం ఎక్కడున్నను ఏమి చేస్తున్నను ఇతరులతోనైనను, మన బంధువులతోనైనను, పిల్లలతోనైనను వాటిని గూర్చియే మాట్లాడవలెను. అటువంటి కుటుంబాలు క్రీస్తునందు బహు ఆశీర్వాదములు పొందుననే దేవుని వాక్యం మీకు తెలిసినదే! మీరునూ చేతనైనంత మట్టుకు కరపత్రాలు, పుస్తకాలు, వ్రాసిన వారిని ప్రోత్సహించండి. దేవుని వాక్యంలో గల జ్ఞానం అనేకులకు తెలియపరచుటకు సహాయం చేయువారిలో మీరుండాలి, దేవుడిచ్చు మేలు పొందాలి.

**ఎల్లప్పుడు మేలైనదానిని అనుసరించి నడుచు కొనుడి.** (1 థెస్స 5:15).

***మేలైనది చేయనెరిగియు ఆలాగు చేయనివానికి పాపము కలుగును.***

(యాకోబు 4:17)

- ఆమెన్ (అట్లవునుగాక)

...మహత్తయిన కార్యములను, లెక్కలేనన్ని అద్భుత క్రియలను ఆయన చేయుచున్నాడు. (యోబు 9:10)

**శాంతిపండుగలు**

2006 డిసెంబర్ 7,8,9, ప్రతిరోజూసా॥ 6.00 గం॥లకు
సుబ్బలక్ష్మీ కళ్యాణమండపం, న్యూకాలనీ, విశాఖపట్నం

వర్తమానికులు:
**బ్ర॥ డి. అరుళ్‌రాజ్**

అదే రోజు, అదే స్థలంలో ఉదయం 9.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు
**అగ్ని సదస్సు**

ఆహ్వానించువారు: పాస్టర్. ఎం.ఆర్.మోహన్‌రావు, క్రైస్ట్ మిషన్ చర్చి

## మేము దేవుని జతపనివారమై యున్నాము (1 కొరింథీ 3:9) 'క్రైస్తవనాడు' ను సంప్రదించుటకు జతపనివారు

**వై.కె.రాజు**, 9849134647, 0891-6575527(ర)
**పాస్టర్ జె.స్టీవెన్**, 9848709352, ఆరిలోవ, విశాఖ
**పాస్టర్ వి. ప్రసాద్‌పాల్**, అగనంపూడి, విశాఖ, 9396863828
**పాస్టర్ ఎం.భాస్కర్**, కడప, 9866368503
**పి.డేవిడ్‌రాజీవ్** టెక్కలి, 9347262030
**పాస్టర్ సి.హెచ్.సూర్యనారాయణ** చీపురుపల్లి, 08952283243

**పాస్టర్ జాలాపాల్**, విజయవాడ, 9347728846
**జె.సుందరబాబు**, 0891-6943095 పాతగాజువాక
**పాస్టర్ ఎం.మోహన్‌పాల్**, 9949704202, పార్వతీపురం
**పాస్టర్ ఎన్.బి.అనుగ్రహం**, ఆర్.కె.పురం, విశాఖ, 9247279195
**కె. మరియరాజు,మేరీ కుమారి**, విజయవాడ, 98483-17653, 9866282900
**పాస్టర్ జెషురూన్**, రాజాం, పాలకొండ 9391671905
**పాస్టర్ బి.ఎలీషా**, 0891-2601021, మధురవాడ

**పాస్టర్ కె.సామ్యూల్‌రాజు**, 9393261632, తూ.గో.జిల్లా
**డి. ఐజక్**, ఆరిలోవ కాలనీ, విశాఖ
**పాస్టర్ వరప్రసాద్**, 9849939375, విజయనగరం
**పాస్టర్ డానియేలు**, అరకు; **పాస్టర్ సామ్యేలు**, ఈతమానువలస
**పాస్టర్ పి.గమలీయేలు**, 9989369530 చంద్రయ్యపేట, శ్రీకాకుళం
**ఆర్.చందరరావు, ఈశ్వరమ్మ** పొందూరు, శ్రీకాకుళం
**పాస్టర్ కె.నిత్యానందం**, పాలఖండ్యాం, శ్రీకాకుళం

**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

# నిత్యజీవమిచ్చు బైబిలు నేర్చుకుందాం! నేర్పుదాం! ప్రభువు యిచ్చు మేలు పొందుదాం!!

# బైబిల్ ప్రాముఖ్యత




**జ్ఞానుల నాలుక మనోహరమైన జ్ఞానాంశములు పలుకును.** సామెతలు 15:2

బైబిలు దేవుని గ్రంథమని, అందు గల లేఖనాల పరమార్ధం మానవులందరును ఎరిగి తనను తెలిసికొందురని దేవుని ఉద్దేశ్యమై ఉన్నది. దేవుని ఉద్దేశాలను సంపూర్ణంగా ఎరుగుటకు దానిని దివారాత్రులు ధ్యానింప బద్ధులై యున్నాము. దేవుని ఉద్దేశాలను ఎరుగుట ఎలా? అలా బైబిలును పరిశోధిస్తే....

**కొంత ఇచ్చుట కొంత అచ్చుట యెహోవా వాక్యము మీకు వచ్చును. యెష 28:13**

దేవుడు తను చెప్ప దలచుకొన్నది ఒకేచోట చెప్పరని, కొంత ఒకచోట, మరికొంత ఇంకొక చోట ఉంటుందని, వాటిని వెతికి చదివి గ్రహించి ఒక వరుసక్రమములో చదువునప్పుడే ఆయన ఉద్దేశ్యములు మనకు అవగాహనమగును. మన ఉద్దేశాలను అందులో జొప్పించరాదు. అది మనకు శ్రమ.

**ఆలోచన చెప్పువారు లేనిచోట ఉద్దేశ్యములు వ్యర్థమగును. ఆలోచన చెప్పువారు బహుమంది యున్న యెడల ఉద్దేశములు దృఢపడును. సామి 15:22.**

పై లేఖన భాగం మనం గ్రహిస్తే ఆలోచన చెప్పువారు లేకపోతే ఉద్దేశాలు అవి మానవులవైనా, దేవునివైనను వ్యర్ధమగునని తెలుస్తుంది. **మనం దేవుని గూర్చి ఆలోచించునప్పుడు, దైవాలోచన కలిగి సత్యవాక్యమును సరిగా విభజించువానిగా ఉండవలెను.** లేనియెడల దేవుని వాక్యము కలిపి చెరుపబడి కుటుంబములకు కుటుంబములే నరక పాత్రులగుటకు అవకాశమెక్కువ. బైబిలు నానా సమయాలలోను సుమారు 40 మంది వ్రాసినట్లు ఎవరు ఏ కాలమందును వ్రాసినను అవన్నియు ను ఒకే వ్యక్తి (దేవుని శక్తి) ఉద్దేశ్యమై నట్లును, ఒక్క అర్థమే వచ్చునట్లును, దేవునిని సంపూర్ణముగా ఎరుగుటకు తోడ్పాటు కలిగించునట్లును కనబడును. బైబిలునందు గల 66 పుస్తకముల పరమార్ధం పరమాత్ముని తెలుపు సుళువైన మార్గము.

**దేవోక్తులు యూదుల పరము చేయబడెను. రోమా 3:2.**

దేవుని మాటలు యూదుల పలుకు దురని, వారిని దేవుడే ప్రత్యేక జనాంగ ముగా ఏర్పరచుకొన్నారని బైబిలు చదువువారికి తెలియని విషయం కాదు. అందు కారణంగా బైబిలు చదివి గ్రహించుటకు యూదుల రచనాశైలిని మనం గ్రహింపబద్ధులై యున్నాము. ఇశ్రాయేలీ యులు వ్రాయునప్పుడు జరిగిన విష యం ముందుగా వ్రాసి, దాని వివరణ తరువాత వ్రాయుదురను సంగతి బైబిలు నందు మనకనేక చోట్ల కనిపించును.

బైబిలును వివరించాలనే నా సంకల్పాన్ని అభినందిస్తున్న వారందరిని బట్టి దేవునికి స్తోత్రములు.

**కొంత ఇచ్చుట కొంత అచ్చుట యెహోవా వాక్యము మీకు వచ్చును.** (యెష 28:13)

దాని వివరణ తరువాత వ్రాయుదురను సంగతి బైబిలు నందు మనకనేక చోట్ల కనిపించును.

**ఆదికాండము**

భూమి, ఆకాశములు దేవుని సృష్టియని, వాటిని వాటియందున్న సమస్తమును తన పిల్లలైన మనకోసమే దేవుడు చేసెనని నవంబర్ 2006, 1-15 'క్రైస్తవ నాడు' ద్వారా కొంత తెలుసుకున్నారని నమ్ముతున్నాం. ఇక రెండవ వచనంలోకి వెళ్దాం.

***భూమి నిరాకారముగానూ శూన్యముగానూ ఉండెను. చీకటి అగాధ జలముపైన కమ్మియుండెను. దేవుని ఆత్మ జలముల పైన అల్లాడుచుండెను.*** (ఆది 1:2)

భూమికి ఆకారము లేదనియు, శూన్యముగా ఉందనియు వ్రాయబడిన మాటకు ఆకారము లేదంటే భూమి గుండ్రంగా లేదని కాదు, ఏ వస్తువుకైనా ఒక ఆకారము కలిగివుందని చెప్పబడాలంటే ఆ వస్తువుపై రూపురేఖలు చెక్కబడాలి. లేక చేయబడాలి. అపుడే వాటివలన ఆ వస్తువుకు ఒక ఆకారము వస్తుంది. చీకటి అగాధ జలము భూమిపై కమ్మియుండుట వలన భూమిపై ఎటువంటి జీవజాలము లేకపోవుట వలన, నిరాకారముగా ఉందని దేవుని ఆత్మచేత చెప్పబడిన మాట మోషే ద్వారా ఆదికాండము నందు వ్రాయబడింది. ఇక దేవుని ఆత్మ జలములపైన అనగా భూమిపై కమ్మియుండెను. జలముల 'పైన' అల్లాడుచుండెనంటే తన సంకల్పం ప్రకారం సృష్టిచేయుటకు పూనుకొనుటకు సిద్ధపడిందని అర్థం. అందు కారణంగా భూమి, అందుగల కృత్యములు రూపించుటకు ముందుగా కావలసిన అవసరమైనదైన వెలుగును దేవుడు చేసినట్లు వ్రాయబడిన వాక్య వివరణలోకి వెళ్దాము.

***దేవుడు - వెలుగు కమ్మని ఆజ్ఞనియ్యగా వెలుగు కలిగెను. వెలుగు మంచిదైనట్లు దేవుడు చూచెను. దేవుడు వెలుగును చీకటిని వేరుపరచెను. దేవుడు వెలుగునకు పగలనియు, చీకటికి రాత్రి అనినియు పేరు పెట్టెను. అస్తమయును, ఉదయమును కలుగగా ఒక దినమాయెను.***

*(ఆది 1: 3-5)*

దేవుడు తన సృష్టి కార్యములో ముందుగా వెలుగును కలిగించెను. ఇక్కడ మనకొక అనుమానం రావచ్చు అంతకుముందు వెలుగు లేదాయని? వెలుగు అంతకు మునుపును ఉంది. "దేవుడు వెలుగైయున్నాడు" ఆ వెలుగులో కొంత ఈ లోక సృష్టికి కలిగించాడు అని మనం తెలుసుకోవాలి. అలా కలిగించిన వెలుగే ప్రభువైన యేసుక్రీస్తు. ఆయన వెలుగైన దేవునిలో భాగమని ఆయన వెలుగుకు రూపమని ఆ వెలుగు చేతనే సర్వమూ అనగా లోకం (సృష్టి) అంతా సృష్టించబడిందనే వివరణ దేవుని వాక్యంలో మరికొంత ఇంకొకచోట ఉంటుంది. అదియును చదివి గ్రహించుకొన బద్ధులైయున్నాము. ప్రభువైన యేసుక్రీస్తు తన బ్రతుకుకాలంలో ప్రకటించుకున్న మాటగా బైబిలునందున్న వాక్యం.

***"నేను లోకమునకు వెలుగునైయున్నాను"*** (యోహాను 8:12)

యేసుక్రీస్తు లోకమునకు అనగా భూలోకమునకు అనగా భూమికి అవసరంగా చేయబడిన ఆకాశ మహాకాశాల, గ్రహాలతో కూడిన వాటితో సహా అని అర్థం. ఇంత సృష్టియు అనంత విశ్వంలో కొంతేనని నేటి సైన్సు ద్వారా మనకు తెలుస్తుంది. మిగతా విశ్వమంతా చీకటి పదార్థమని (డార్క్‌మేటర్) సైన్సు తెలియజేయగా మనం నమ్ముతున్నాం. యేసు నేను లోకమునకు వెలుగని లోకమంటే ఆయన శరీరధారిగా వచ్చిన మన భూలోకమని, ఈ లోకానికి ఆయనే వెలుగని గ్రహించుకున్నాం. అందును బట్టి ఆయన వెలుగులో వున్న ప్రకారము మనమును వెలుగులోనున్నవారమై ఉండాలని ఆయన బోధించారు. యేసుక్రీస్తు ఏ వెలుగులో ఉండి మనలను కూడా ఆ వెలుగులో ఉండమన్నారని బైబిలునందు చూస్తే...

**"దేవుడు (మనందరకును తండ్రి) వెలుగైయున్నాడు**

(1 యోహాను 1:5)

దేవుడు వెలుగని ఆ వెలుగులో యేసుక్రీస్తు ఉంటూ, యేసుక్రీస్తనే వెలుగులో మనముంటే మనందరము కూడా వెలుగువారమై, వేవుని వారమై యుందుమని లేఖన సారాంశము. యేసుక్రీస్తే దేవుని వాక్యమని, ఆయన లేకుండా ఏమీ కలుగలేదని కలిగియున్నవన్నియును ఆయన ద్వారానే కలిగియున్నవని మనకు లేఖనాధారాలు కలవు (యోహాను 1:2,3).

యేసుక్రీస్తే దేవుని జ్ఞానమును, శక్తియునని లేఖనం 1 కొరింథీ పత్రిక లో కలదు. ఇందును బట్టి దేవుడు తన సృష్ట్యారంభమున ప్రథమ ముగా జ్ఞానం (క్రీస్తు) చేసెనని సామెతలు గ్రంథమందున్న ఆధార వాక్యం....

***పూర్వకాలమందు తన సృష్ట్యారంభమున తన కార్యములలో ప్రథమైనదానిగా యెహోవా (ఉన్నవాడు లేక తండ్రియైన దేవుడు) నన్ను (యేసుక్రీస్తు) కలుగజేసెను.*** (సామె 8:22).

ప్రియులారా! పై వివరణ ఆసాంతము మీరు చదివి గ్రహించుకున్నారని నమ్ముచున్నాం. బైబిలునందు అనంత దేవుని జ్ఞానం మనం తెలుసుకోవాలంటే ఎంతో ఓర్పు, దేవునియందు మనకెంతో ప్రేమ కలిగివుండాలి. ఏదో మెట్టుకు బైబిలు చదువువారిగా, బోధించువారిగా వున్నవారు దేవుని అనంత జ్ఞానం ఎప్పటికినీ తెలుసుకొనలేరు. ఆ విధమైన ఆసక్తిలేని వారెవరైనా భుక్తికోసం బైబిలు చదువువారై బోధించువారిగా జీవనం సాగిస్తున్నారని బైబిలు (యేసు క్రీస్తు) నందు ఆసక్తి గలవారు సులువుగా గ్రహిస్తారు.

ప్రియులారా! మీరెలా చదివి గ్రహించుకుంటున్నారు? మీకై మీరు ఆలోచించుకోండి. అనంతమైన దేవుని జ్ఞానం మనకు అనుగ్రహించబడింది. మన బ్రతుకుకాలంలోనే అది చదివి దేవుని తెలుసుకుందాం! బ్రతికున్నంత వరకే మన ఇష్టం, చావు తరువాత దేవుని ఇష్టం. జాగ్రత్తపడదాం. దేవుని ప్రేమిద్దాం. ఇహమందును పరమందును మేలు పొందుదాం

- ఆమెన్ (అట్లవునుగాక)

'క్రైస్తవనాడు' పత్రిక కొరకు సంప్రదించండి:
ప్రతిరోజూ ఉదయం 8 గం॥ నుండి రాత్రి 8 గం॥లోపు
సెల్: 9866113513

# సంఘచరిత్ర ఎయిర్‌పోర్టు బాప్టిస్టు చర్చి

కంచరపాలెం
విశాఖపట్నం




**ఎయిర్‌పోర్టు బాప్టిస్ట్ చర్చి 59వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా సంఘచరిత్ర**

| | |
|---|---|
| స్థాపితం : | క్రీ॥శ॥ 1948 |
| స్థలం : | కంచరపాలెం, విశాఖపట్నం |
| | **క్రీ॥శ॥ 1948 నుండి క్రీ॥శ॥ 2007 వరకు** |
| కాపరుల సంఖ్య : | 14 |
| ప్రెసిడెంట్ల సంఖ్య : | 22 |
| సెక్రటరీల సంఖ్య : | 14 |
| కోశాధికార్ల సంఖ్య : | 19 |

'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం

2006, నవంబర్ 25, 26 తేదీలలో సాయంత్రం 6.00 గం॥ల నుండి ఎయిర్‌పోర్టు బాప్టిస్టు చర్చి 59వ వార్షికోత్సవ వేడుకలు అతిఘనంగా జరిగాయి. విశ్వాసుల ఉజ్జీవానికై రెవ.థియోప్లస్ దైవ వర్తమానం అందించారు. సంఘంలో విశ్వాసులను బలపరచు లేఖనాలు బోధిస్తూ ప్రసంగించారు. నవంబర్ 26 వార్షికోత్సవ దినాన సంఘ పురోభివృద్ధికి కృషిచేసిన 9 మంది నాయకులు, నాయకురాండ్రను సంఘం తరపున కమిటీవారు సత్కరించారు. అటువంటి కార్యక్రమాల వలన మరెందరికో ప్రేరణ కలగాలని క్రైస్తవనాడు ఆశిస్తోంది. కార్యక్రమంలో సంఘ కాపరి రెవ.డా॥ ఎం.వి. లివింగ్‌స్టన్, సంఘాధ్యక్షులు బ్రదర్ ఎం. దేవానంద్, కార్యదర్శి బ్రదర్ ఎం.పి.సాల్మన్‌రాజు, కోశాధికారి బ్రదర్ అజారి ఏలియా మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, స్త్రీల సొసైటీ, యూత్ పాల్గొని చర్చి 59వ వార్షికోత్సవాలను జయప్రదం చేశారు.

# గొప్పరక్షణ - నిత్యరక్షణ



పాస్టర్ గండి శామ్యూల్‌జాన్,
పి.ఎం.పాలెం, విశాఖ

ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము? హెబ్రీ 2:3. ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచి చూనట్లుగా ఉండెను. ఇప్పుడైతే అంతటను, అందరునూ మూరుమనస్సు (రక్షణ) పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు. (అపొ॥ 17:30)

నేడు ఈ ఇంటికి రక్షణ వచ్చియున్నది. (లూకా 19:9)

మన ప్రభువైన క్రీస్తుయేసు నామములో 'క్రైస్తవనాడు' పాఠకులకు ప్రేమవందనములు.

దేవుని వరమైయున్న గొప్పరక్షణ, నిత్యరక్షణను గూర్చి ధ్యానము చేసుకొందము.

యేసుప్రభువు సంచరించుచు యెరికో పట్టణములో ప్రవేశించెను. సుంకపు గుత్తదారుడును, ధనవంతుడునైన జక్కయ్య – యేసు ఎవరని చూడగోరెను గానీ పొట్టివాడైనందున జనులు గుంపుకూడి యుండుట వలన చూడలేకపోయెను. యేసు ఆ త్రోవను రానైయుండెను గనుక అతడు ముందుగా పరుగెత్తి ఆయనను చూచుటకు ఒక మేడిచెట్టెక్కెను. యేసు ఆ చోటికి వచ్చినపుడు కన్నులెత్తి చూచి జక్కయ్యా త్వరగా దిగుము నేడు నేను నీ ఇంటనుండవలసియున్నదని అతనితో చెప్పగా, అతడు త్వరగా దిగి సంతోషముతో ఆయనను చేర్చుకొనెను. జక్కయ్య నిలువబడి – ఇదిగో ప్రభువా నా ఆస్తిలో సగము బీదలకిచ్చుచున్నాను. నేనెవరి యొద్దనైనను అన్యాయముగా దేనినైనను తీసికొనిన వక్షమున అతనికి నాలుగంతలు మరల చెల్లింతునని ప్రభువుతో చెప్పెను. అందుకు యేసు– ఇతడును అబ్రహాము కుమారుడు గనుక నేడు ఈ ఇంటికి రక్షణ వచ్చియున్నది. నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను (లూకా 19:1-10).

పైన వ్రాయబడిన వాక్యభాగము ద్వారా జక్కయ్య అనే మనుష్యుడు ఏలాగు రక్షణ పొందెనో గ్రహించుదము. రక్షణ అనగా ఆపద నుండి తప్పింపబడుట. జక్కయ్య ధనవంతుడు. పన్నులు వసూలు చేసే గుత్తదారుడు. అయినా, ప్రభువైన యేసును చూడాలని హృదయపూర్తిగా ఆశించాడు. నీవు ఎప్పుడైనా హృదయపూర్తిగా యేసు ప్రభువు ఇచ్చే ఉచిత ఆత్మరక్షణను పొందాలని ఆశించావా?

ఆ ప్రభువుని గూర్చి సంపూర్ణముగా తెలుసుకోవాలని కోరుకొన్నావా? జక్కయ్య చూడాలని ఆశించడానికి కారణం బహుశా ఆయన చేసిన అద్భుతములు, ఆయన బోధలు, మంచితనము, ఆయన ప్రేమ, నీవు క్రైస్తవునిగా బైబిల్‌లోని సువార్త గ్రంథముల ద్వారా ప్రభువు పుట్టుక, ఆయన బోధలు, అద్భుతములు, ఆయన తగ్గింపు, ఆయన సిలువయాగం, ఆయన పునరుత్థానం అంతా చదివి ఆయన ఇచ్చే రక్షణ అనగా పాపక్షమాపణ పొందనివారనేకులు. కారణం దాని అవసరత దాని విలువ గుర్తించలేదు. జక్కయ్య పొట్టివాడైనందున, జనులు గుంపుగా ఉన్నందున ప్రభువైన యేసును చూడలేకపోయెను. మనము కూడా మన మత ఆచారాలు, పద్ధతుల వల్ల, అయ్యో నేను పాపినని గ్రహించనందువల్ల, శరీరాశల వల్ల ప్రభువు ప్రేమను ఆయనిచ్చే క్షమాపణను పొందలేకపోవుచున్నాము. అయిననూ జక్కయ్య యేసును చూడాలనే కోరికను విడనాడలేదు. నిరాశ చెందలేదు. నీవు కూడా హృదయపూర్తిగా నాకు ప్రభువు కావాలి. ఆయన బిడ్డగా ఉండాలనే కోరికను విడవకు. జక్కయ్య ప్రభువును చూచుటకు దారి ప్రక్కన ఉన్న మేడిచెట్టు ఎక్కి కూర్చున్నాడు. ఎంత ఆసక్తి, ఎంత పట్టుదల. జక్కయ్య చెట్టును ఆశ్రయించినట్లుగా చాలామంది క్రైస్తవులు తమ మంచి క్రియల మీదా, చందాలు ఇచ్చుట, ప్రార్థించుట వాటిమీద ఆనుకొని రక్షణ అనుభవమును పొందలేకపోవుచున్నారు. రక్షణ, క్రియలు ద్వారా పొందలేమని గ్రహించాలి. జక్కయ్యను ప్రేమించిన యేసు, అతని ఆశను మనస్సును గ్రహించిన యేసు ప్రభు అతని దగ్గరకు మేడిచెట్టు దగ్గరకు వచ్చి జక్కయ్యా త్వరగా దిగు అని సెలవిచ్చారు. ప్రభువుకు మన మనస్సు తెలుసు. మన పేర్లు తెలుసు. నీ పేరుతో నిన్ను పిలుచుటకు ప్రభువు సిద్ధంగా వున్నారు. జక్కయ్య త్వరగా దిగి, సంతోషముతో ప్రభువును తన ఇంటిలో చేర్చుకొనెను. నీవు ప్రభువు వాక్యమునకు లోబడాలని గ్రహించావా? నా కుమారుడా నీ హృదయము నాకిమ్ము అని ప్రభువు చెప్పుచున్నారు, హృదయమనే తలుపు తట్టుచున్నారని వాక్యము చెపుతున్నది. జక్కయ్య వలె త్వరగా సంతోషంగా లోబడాలి. ఈ దినము లోబడు, ప్రభువు నీకు సంతోషం, ఆయనిచ్చే పాపక్షమాపణ పొందగలవు. జక్కయ్య ఇంటిలోనికి ప్రభువు వచ్చారు. జక్కయ్య జీవితం, హృదయం పూర్తిగా మారిపోయింది. ఒకప్పుడు ధనాశతో అన్యాయంగా ధనం సంపాదించాడు.

పాపంతో, శాపంతో అశాంతిగా వున్నాడు. ఇప్పుడు అది ప్రభువుకు ఇష్టమైనవి కావని గ్రహించాడు. వెంటనే ప్రభువుతో చెప్పుచున్నాడు. నా ఆస్తిలో సగం బీదలకిస్తాను. ఎవరి యొద్ద అన్యాయంగా తీసుకొన్ననూ నాలుగంతలు తిరిగి ఇచ్చేస్తాను. ఎంతమార్పు, ఎంత విధేయత. క్రీస్తునందున్నవాడు నూతన సృష్టి. ఇవిగో పాతవి గతించెను. నీవు కూడా నూతన సృష్టిగా చేయబడాలంటే పాత జీవితం, దురలవాటులు, శరీరాశలు, అల్లరితో కూడిన ఆటపాటలు, అబద్ధాలు, గర్వము మొదలయినవి విడిచిపెట్టాలి. చాలామంది పాత పాప జీవితం మార్చుకొని విడిచిపెట్టని జీవితాల ద్వారా ప్రభువిచ్చే రక్షణ వరం పొందలేకపోవుచున్నాడు. జక్కయ్య మారుమనస్సును చూచి ప్రభువు అతనితో ఇతడును అబ్రహాము కుమారుడు. ఈ ఇంటికి రక్షణ వచ్చియున్నది. ఎంత సంతోషం. జక్కయ్య రక్షింపబడి దేవుని కుమారుడయ్యాడు.

ఆత్మరక్షణ అనగా పాపక్షమాపణ. ప్రభువు కుమారుడవుగా, కుమార్తెగా చేయబడుట. రక్షణపొందుట దేవుని ఆజ్ఞకు లోబడుట. రక్షణ యేసు నామములోనే పొందవలె. మరి ఎవని వలనను రక్షణ కలుగదు. ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గానీ ఆకాశం క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము. (అపొ॥ 4:12)

ప్రభువు నిన్ను ప్రేమించి, నిన్ను రక్షించుటకు నీ పాపములు క్షమించుటకు, నిన్ను విమోచించుటకు అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణమునిచ్చెను. సిలువపై వ్రేలాడి తన నిర్దోషమయిన రక్తమును ఒలికించెను. మన కోసం చనిపోయి పాతిపెట్టబడి పునరుత్థానుడయ్యెను. ప్రభువు నీ కోసం మరల తిరిగి వచ్చి తన రాజ్యమును స్థాపించును.

యేసురక్తము మన ప్రతి పాపము కడిగి పవిత్రపరచును. (1 యోహాను 1:7)

సోదరుడా! సోదరీ!

నీ పాపములు క్షమించబడిన నిశ్చయత నీకుందా, ఆత్మరక్షణ అనుభవం నీకుందా? నీ పేరు జీవగ్రంథములో వ్రాయబడిందా? ఈ విషయాలు చాలా ముఖ్యమయినవి. ఈ లోకం మనకు శాశ్వతమయినది కాదు. జక్కయ్య వలె ప్రభువు బిడ్డగా మారి క్రీస్తు జీవంపొందు.

నీవు ప్రభు సన్నిధిలో మోకరించి నీ పాపములు దుఃఖముతో ఒప్పుకొని విడిచిపెట్టు. ప్రభువు నిన్ను క్షమించి నీ హృదయములో సమాధానమను గ్రహించును.

మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.

మనము పాపము చేయలేదని చెప్పుకొనిన యెడల ఆయనను అబద్ధికునిగా చేయువారమగుదము.

మరియు ఆయన వాక్యము మనలో ఉండదు. (1 యోహాను 1:9-10) ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేస్తే నరకశిక్ష నుండి తప్పించుకొనలేవు. ప్రభువు మిమ్ము దీవించును గాక!

FESTIVAL OF HOPE

19, 20, 21 JANUARY 2007 AT 6 P.M. GURAJADA KALAKSHETRAM



REV. WILL GRAHAM
U.S.A
(REV. BILLY GRAHAM'S GRANDSON)
GOD HAS RAISED HIM IN THE PRESENT GENERATION TO PREACH THE LIFE-TRANSFORMING AND POWERFUL WORD OF GOD)



REV. FINNY MATHEWS
AN INTERNATIONAL SPEAKER BEING USED MIGHTILY BY GOD TO PREACH THE MESSAGE OF HOPE AND DELIVERANCE

EVENTS AT VUDA CHILDREN THEATER
**LEADERSHIP SEMINOR :** 20-1-2007 FROM 10 A.M. TO 1 P.M
**UNITED SUNDAY WORSHIP :** 21-1-2007 FROM 11 A.M. TO 1 P.M
SOUL INSPIRING MELODIOUS MUSIC & WORSHIP BY
JESUS HEALS WORSHIP TEAM

LOCAL CONTACT ADDRESS :

CHAIRMAN
**ROLLAND WILLIAMS**
PH.0891 2712500
CELL : 98481 85111

**DR. LUKE**
P.O.BOX 400,
WALTAIR R.S (PO)
VISAKHAPATNAM-530 004.
PH : 0891 2558650 CELL : 94401 56155

HOSTED BY : ALPHA INTERNATIONAL MINISTERIES

డా॥ లూక్ ఆధ్వర్యంలో
2007 ఫిబ్రవరి 20,21,22 మరియు మే 11,12,13 తేదీలలో
సువార్త మహాసభలు జరుపబడును.
పూర్తి వివరాలు తదుపరి సంచికలలో...

# 'యేసుక్రీస్తు ప్రార్థనామందిరం' ప్రతిష్ట

విజయనగరం, పెదవేమలి గ్రామం, గంట్యాడ మండలంలో "యేసుక్రీస్తు ప్రార్థనామందిరం' నవంబర్ 27వ తేదీ సోమవారం నాడు ఘనంగా ప్రతిష్టించబడింది. కాపరి ఎ.ఇమ్మానుయేల్ మరియు సంఘస్థులు ప్రయాసతో కట్టబడిన ఈ మందిరం, పెదవేమలి పరిసర ప్రాంతాలకే కాకుండా జిల్లాలో వున్న ఇతర సంఘాల వారందరికి ఆలోచన, ఆసక్తి రేకెత్తించే విధంగా అతి తక్కువ ఖర్చుతో కట్టబడింది. తక్కువ ఖర్చుతో అతి సుందరంగా రవాణా సౌకర్యాలు, అతి తక్కువగా గల మారుమూల ప్రాంతమైన పెదవేమలి గ్రామంలో కట్టబడినదీ మందిరం. కాపరి మరియు విశ్వాసుల ప్రార్థనల వలననే సాధ్యం. అది ప్రభువు వారికిచ్చిన ఆధిక్యత. వారికి తగిన విధంగానే కాపరులను, సేవకులను బలపరచు ప్రార్థనాపరులైన **బిషప్ డా॥కె.జాన్‌పీటర్**చే ప్రతిష్టింపజేయుట ప్రభువైన యేసుక్రీస్తు వారికిచ్చిన ఉచిత కృపమాత్రమే! అతి తక్కువ ఖర్చుతో అత్యద్భుతంగా మందిరాన్ని సొంతంగా నిర్మించుకున్న కాపరి ఎ.ఇమ్మానుయేలు మరియు సంఘస్తులు ఎంతైనా అభినందనీయులు మరియు అటువంటి వారెందరికో మార్గదర్శులైనారు.



***యుపిఎఫ్ ఫౌండర్ & ప్రెసిడెంట్ బిషప్ డా॥కె.జాన్‌పీటర్ తన జన్మదినాన విజయనగరం జిల్లా కొత్తవలసలో ప్రతిష్టించిన మందిరం***
*(సంఘ కాపరి జాన్‌భూషణం ఈ మందిరాన్ని 'శృంగారమనే దేవాలయం'గా అభివర్ణించారు)*




తూర్పుగోదావరి జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన మారేడుమిల్లిలో ఇటీవల బైబిల్ కాలేజీకి శంకుస్థాపన జరిగింది. యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఫౌండర్ & ప్రెసిడెంట్ బిషప్ డా॥కె.జాన్‌పీటర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమ వివరాలు తదుపరి సంచికలో... (ఇన్‌సెట్లో బిషప్ డా॥కె.జాన్‌పీటర్)



పశ్చిమబెంగాల్ రాష్ట్రం ఖరగ్‌పూర్‌లో మూడు రోజుల పాటు **'క్రీస్తు రక్షణ సువార్త కూటములు'** ఘనంగా జరిగాయి.
యుపిఎఫ్ అధ్యక్షులు బిషప్ **డా॥కె.జాన్‌పీటర్** ఈ సభలకు ముఖ్య వాక్యోపదేశకులు.

**ఆశ్చర్యకరం : ప్రపంచంలో అతి పొడవైన ప్లాట్‌ఫాంపై అర్థరాత్రి 12 గం॥ల నుంచి 2 గం॥ల వరకు ఆశ్చర్యకరంగా ప్రభువైన యేసుక్రీస్తు జరిగించిన సువార్త** కూటములు ముగించుకుని తిరుగు ప్రయాణంలో కొన్ని అనివార్య కారణాల వల్ల రైలు రాకడ రెండు గంటల పాటు ఆలస్యమైంది. కావున మహిమ గల దేవుడు ఆ సమయాన్ని సద్వినియోగమయినట్లు తన వాక్య పరిచర్యకై నడిపించిన విధానం అద్భుతం. ఆ ఆలోచన యేసుక్రీస్తు మనసున్న జాన్‌పీటర్, యుపిఎఫ్ వారికే సొంతం. యుపిఎఫ్ క్వయర్ పాటలు పాడి ప్రభువును మహిమ పరచగా, స్టీవెన్ గారు వాక్యం బోధించి అందరినీ ఆత్మీయంగా బలపరచి, నడిపించారని అనుకుంటున్నారు.



Printed & Published and Edited, Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam-40, Andhrapradesh, Ph : 9849134647, Printed at Vinay Off-set Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam-16